RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 2 | గురువారం 23 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00


## బెంగాల్‌లో బాబ్రీ మసీదు

# కట్టనీయం: అమిత్‌షా

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. 'ఇవాళ బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు.హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. '



వార్త 2లో



### ఖర్గే వ్యాఖ్యలపై ఈసీకి

## బీజేపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్ (జుజ)ను కలిసింది. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది అత్యంత వివాదాస్పదమైన, వ్యక్తిగత దూషణగా బీజేపీ ప్రతినిధులు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ క్షమాపణలు చెప్పించాలని కోరారు. ఈసీఐని కలిసిన ప్రతినిధి బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు. అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు ఉన్నారు.

వార్త 2లో



## పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది.. ప్రధాని మోదీ ట్వీట్..

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

2



## ఎమ్మెల్సీల నియామకంపై విచారణ వాయిదా.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జులై 22వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం కొత్తగా సిఫార్సు చేసిన అభ్యర్థులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్‌కు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

2



2

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కరరావు గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. 20 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాదెండ్ల.. ఆరోగ్యం మరింత క్షీణించడంతో కన్నుమూశారు.

### కాళేశ్వరం కేసులో హైకోర్టు

## ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ ఈరోజు (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు.



2

### కాళేశ్వరం విచారణలో

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: కిషన్‌రెడ్డి

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకత వకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేది కకు సంబంధించి ఈరోజు( బుధవారం) తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతం గా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.

2





2

## కెసిఆర్‌ను కాపాడేందుకు రేవంత్ శతవిధాల ప్రయత్నిస్తున్నారు: బండి సంజయ్

## ఆర్టిసి సమ్మె.. పురుషులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం..

**పెద్దపల్లి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసి సమ్మె కొనసాగుతోంది. బుధవారం ఉదయం నుంచి ఆర్టిసి బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. పెద్దపల్లి జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని డిపో నుంచి ఆర్టిసి అద్దె బస్సులను నడుపుతోంది. డ్రైవర్లను ఏర్పాటు చేసుకొని పోలీసు బందోబస్తు మధ్య వీటిని తిప్పుతోంది. కండక్టర్లు అందుబాటులో లేకపోవడంతో పురుషులకు టికెట్లు తీసుకోవడం లేదు. దీంతో ప్రయాణికులందరూ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.



## హైకోర్టు తీర్పు ఎవరికీ చెంపపెట్టు కాదు: కోదండరాం



**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై టీజేఏసీ అధ్యక్షులు కోదండరాం స్పందించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని, లోపాలు ఉన్నాయని కాగ్, విజిలెన్స్, ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లు ఇచ్చాయని తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవచ్చన్నారు. విచారణ చేయకపోతే సీబీఐదే తప్పవుతుందని టీజేఏసీ అధ్యక్షులు చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని తెలుస్తున్నప్పుడు చర్యలు తీసుకోడానికి ఇబ్బంది ఏంటని కోదండరాం ప్రశ్నించారు. 'బ్యారేజ్ నిర్మాణంలో పిల్లర్లు కుంగిపోయినవి మనకు కనిపిస్తుంది కదా... ఇంకేం కావాలి' అని అన్నారు. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ఎవరకీ చెంపపెట్టు కాదని కోదండరాం స్పష్టం చేశారు.

# ఖర్గే వ్యాఖ్యలపై ఈసీకి బీజేపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్ (జుజ)ను కలిసింది. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది అత్యంత వివాదాస్పదమైన, వ్యక్తిగత దూషణగా బీజేపీ ప్రతినిధులు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ క్షమాపణలు చెప్పించాలని కోరారు. ఈసీఐని కలిసిన ప్రతినిధి బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు. అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ మంగళవారం ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది. భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద ఇది నేరమని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలబడతాయని తెలిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడి చేత బహిరంగ క్షమాపణ చెప్పించాలని ఈసీని కోరింది.

### ఖర్గే వివరణ

అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో ప్రశ్నిస్తూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

# పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది.. ప్రధాని మోదీ ట్వీట్..

**ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు దేశం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉగ్రవాదానికి భారతదేశం ఎన్నటికీ తలొగ్గదని హెచ్చరించారు. ఇలాంటి హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

### ప్రధాని మోదీ ట్వీట్..

'గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావు' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# కాళేశ్వరం విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి**

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకత వకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేది కకు సంబంధించి ఈరోజు(బుధవారం) తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతం గా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు.

### హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు..

ఈరోజు రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.. అలాగే, ఫార్ములా వన్ రేస్ పేరు మీద చేసిన ఖర్చులు, డ్రగ్స్ కేసు, భూ ఆక్రమణలు, భూ కేటాయింపులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని.. అవినీతి సొమ్మును కక్కిస్తానని పదే పదే రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ వాటిపై ఒక్కటంటే ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై.. రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడానికి కారణం.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తీయేనని విమర్శించారు.


# ఎమ్మెల్సీల నియామకంపై విచారణ వాయిదా.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

హైదరాబాద్, తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జులై 22వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కొత్తగా సిఫార్సు చేసిన అభ్యర్థులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్‌కు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసిన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ (అజారుద్దీన్) ల నియామకంపై కొత్త గవర్నర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అటార్నీ జనరల్ వెంకటరమణి ధర్మాసనానికి వివరించారు. ఈ నెల 31తో ఆరు నెలల గడువు ముగుస్తున్న తరుణంలో, గవర్నర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ విచారణను కొనసాగించాలా లేదా ముగించాలా అన్నది తేలుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు కట్టనీయం: అమిత్‌షా

**నార్త్ 24 పరగణాలు: అన్వేషనేత్రం ప్రతినిధి**

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (ూాఎత్ ాాష్టుష్ర) మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. 'ఇవాళ బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు. హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. 'ఎవరూ ఆందోళన చెందవద్దు. మమతా దీదీ ఎంత గట్టిగా కోరుకున్నప్పటికీ బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణాన్ని బీజేపీ అనుమతించే ప్రసక్తే లేదు' అని అన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, దుర్గాపూర్ మెడికల్ కాలేజీ, సౌత్ కోల్‌కతా లా కాలేజీలో ఘటనలు చూస్తే రాష్ట్రంలో శంతిభద్రతలు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. రాత్రివేళల్లో మహిళల సంచారంపై



మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మే 5 తర్వాత ఆ పరిస్థితి ఉండదని, చిన్నారి ఆడపిల్లలు కూడా ధైర్యంగా స్కూటరుపై బయటకు వస్తే ఏ దుండగుడు అడ్డుకునే పరిస్థితి ఉండదని చెప్పారు. 'బంగారు బంగ్లా' కలను బీజేపీ సాకారం చేస్తుందని, బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని తిరిగి సుసంపన్న చేస్తుందని అన్నారు.

### కాంగ్రెస్ ఖాతా కూడా తెరవదు..

కాంగ్రెస్ పార్టీ తమిళనాడు, పుదుచ్చేరిలో రెండంకెల స్థాయిలో కూడా సీట్లు తెచ్చుకోలేదని, బెంగాల్‌లో ఆ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితి కూడా లేదని అమిత్‌షా అన్నారు. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించే వారికే ప్రజలు ఓటు వేయాలని, ఈ ఎన్నికలు ఒక ఎమ్మెల్యేనో, ప్రభుత్వాన్నో ఎన్నుకోవడానికే సంబంధించి ఎన్నికలు కావని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని చెప్పారు. 294 అసెంబ్లీ స్థానాలున్న బెంగాల్‌లో తొలివిడత 152 నియోజకవర్గాల్లో ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా, తక్కిన స్థానాల్లో ఈనెల 29న పోలింగ్ జరుగుతుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఱఅఱర్‌వతీ ఖ్బఎ ఖబఋఖతీ =వఎఎఎ) స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ ఈరోజు (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం +ూ.వీం.చీశీ.6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు..

కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుపట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదని.. న్యాయస్థానం ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ముమ్మాటికీ నిజమన్నారు. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయని.. అన్నీ లోపాలే ఉన్నాయని.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి నోటిసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని అన్నారు. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశమని చెప్పుకొచ్చారు.

### కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయింది..

కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయిందన్నారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ బ్యారేజీ దగ్గరికి వెళ్తే ఎవరికైనా కుంగిన తీరు కనబడుతుందన్నారు. లక్ష కోట్లతో కట్టిన బ్యారేజీ మూడేండ్లకే కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టు వాళ్ల హయంలోనే కుంగిపోయిందన్నారు. అందుకు కారణాలేమిటో తేల్చాల్చిన బాధ్యత.. తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజీల కుంగుబాటుకు దారి తీసిన కారణాలు, డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపాలపై తమ ప్రాథమిక నివేదికను బీఆర్ఎస్ హయాంలోనే సమర్పించిందని అన్నారు. బ్యారేజీలకు ఎంచుకున్న ప్రాజెక్టు సైట్ నుంచి డిజైన్లు, నిర్మాణంలో జరిగిన లోపాలన్నింటినీ తమ ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిషన్ బయటపెట్టిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా ఇంజనీర్లను, ఐఏఎస్‌లను, అప్పటి పరిపాలనా బాధ్యులను విచారించి తమ నివేదికను వెల్లడించిందన్నారు. బాధ్యులెవరు, దోషులెవరు.. ఎక్కడెక్కడ తప్పులు జరిగాయని చెప్పారు. ఏమేం లోపాలున్నాయో.. ఎన్డీఎస్ఏతో పాటు విజిలెన్స్, పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలపై ఆగస్టులోనే ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టిందని ప్రస్తావించారు.

### సీబీఐ విచారణకు ఇబ్బంది లేదు..

విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధారంగా దర్యాప్తు జరపాలని సీబీఐ విచారణకు ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఈ దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ జీవోతో పాటు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. హైకోర్టు తీర్పుతో సీబీఐ విచారణకు ఎలాంటి ఇబ్బంది లేదు. తీర్పు కాపీ వచ్చాక ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని అన్నారు. రెండేళ్లుగా ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు అందలేదని చెప్పుకొచ్చారు. ప్రతి ఏడాది ఈ ప్రాజెక్టు పేరిట ప్రభుత్వం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు అప్పులు, వడ్డీలు భరిస్తుందన్నారు. కేవలం రెండు ఫిల్లర్లు కాదని.. మొత్తం పౌండేషన్.. మొత్తం మూడు బ్యారేజీల పునాదులు అనుమానాస్పదంగా ఉన్నాయని ఇప్పటికే దేశంలో పేరొందిన సంస్థల నిపుణులందరూ అభిప్రాయపడ్డారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మానవ తప్పిదమని చెప్పుకొచ్చారు. దేశంలోనే ఇది అతి పెద్ద విధ్వంసమన్నారు. అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందని.. దీనికి బాధ్యులెవరో ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

**హైదరాబాద్,**

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కరరావు గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. 20 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాదెండ్ల.. ఆరోగ్యం మరింత క్షీణించడంతో కన్నుమూశారు.

**1978లో ఎమ్మెల్యేగా..**

నాదెండ్ల భాస్కరరావు 1935 జూన్ 23న గుంటూరులో జన్మించారు. 1978లో విజయవాడ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983లో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. చెన్నారెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 1984 ఆగష్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకూ కేవలం 31 రోజుల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్ర చరిత్రలో అత్యల్పకాలం పదవిలో ఉన్న సీఎంగా నాదెండ్ల నిలిచారు.

# కెసిఆర్‌ను కాపాడేందుకు రేవంత్ శతవిధాల ప్రయత్నిస్తున్నారు: బండి సంజయ్

**హైదరాబాద్:**

కాళేశ్వరంపై హైకోర్టులో వాదనలు వినిపించడంలో ప్రభుత్వం విఫలమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల లోపాలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును హై కోర్టు నిలిపివేసింది. ఆ రిపోర్టు ఆధారంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై చర్యలు తీసుకోవద్దని హై కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై సంజయ్ మాట్లాడుతూ.. కెసిఆర్‌ను కాపాడేందుకు రేవంత్ రెడ్డి శతవిధాలా ప్రయత్నిస్తున్నారని అన్నారు. కెసిఆర్, రేవంత్ కాంప్రమైజ్ పాలిటిక్స్‌కు కాళేశ్వరం నిదర్శనమి పేర్కొన్నారు. "కాంగ్రెస్ పెద్దలకు మూటలు వెళ్తున్నాయి.. ఇక్కడ కేసులు మూసేస్తున్నారు. కెసిఆర్, రేవంత్ క్విడ్ ప్రోకోను ప్రజలు గమనిస్తున్నారు" అని సంజయ్ అన్నారు.

# కర్నాటకలో అమెరికా మహిళపై అత్యాచారం

**బెంగళూరు:**

భారత్ లో అమెరికా మహిళపై అత్యాచారం జరిగిన సంఘటన కర్నాటక రాష్ట్రం కొడుగు జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... అమెరికాకు చెందిన ఓ మహిళ పర్యాటకురాలుగా భారత్ కు వచ్చింది. కుట్రా గ్రామంలో హోమ్ స్టేల్ లో జార్ఖండ్ కు చెందిన వృజేష్ కుమార్ పని చేస్తున్నాడు. సదరు హోమ్ స్టేల్ అమెరికా మహిళ బస చేసింది. సదరు మహిళకు హోమ్ స్టే యజమాని మత్తు మందు ఆమెపై అత్యచారం చేశాడు. ఈ విషయం బయటకు చెప్పకుండా ఫోన్ లాక్కొవడంతో పాటు వైఫ్ ను ఆఫ్ చేశారు. దీంతో తాను మైసూర్ కు వెళ్తున్నానని చెప్పి అక్కడి నుంచి మహిళ బయటపడి అమెరికాకు వెళ్లిపోయింది. తనపై ఇద్దరు అత్యాచారం చేశారని భారత ఎంబసీలో సదరు మహిళ ఫిర్యాదు చేసింది. భారత ఎంబసీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# పిసిబి మాజీ సిఇవో కీలక నిర్ణయం.. ఐసిసిలో ముఖ్యమైన పదవికి గుడ్‌బై

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ సిఇవో వాసిమ్ ఖాన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నుంచి ఆయన వైదొలిగారు. ఐసిసి జనరల్ మేనేజర్ పదవికి గుడ్‌బై చెప్పేశారు. నాలుగేళ్ల పాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన ఇప్పుడు ఆ పదవిని వీడారు. జెఫ్ అల్లార్డస్ నుంచి 2022లో వాసిమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకు ముందు ఆయన పిసిబి సిఇవోగా మూడేళు పనిచేశారు. ఇప్పుడు వైదొలిగినా.. మరో పదవీబ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

## దానవాయిగూడెం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన “-మంత్రి పొంగులేటి”- “చల్లా కృష్ణ”



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం 59వ డివిజన్ దానవాయిగూడెం కి చెందిన 13 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్యాంప్ కార్యాలయం లో లిఖమ్మం టౌన్ జనరల్ సెక్రటరీ చల్లా కృష్ణ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారుల సమక్షంలో కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేయడం జరిగింది , ఈ కార్యక్రమం లో 59 వ డివిజన్ దానవాయిగూడెం గ్రామం నుండి కళ్యాణి లక్ష్మి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు లేక రైతుల అవస్థలు

**కల్లాలో రైతు పడికాపులు**

**హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి – సీపీఐ(ఎం)**



కారేపల్లి : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు అన్నారు. బుధవారం కారేపల్లి మండలం మాదారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులు సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు హమాలీలకు చెల్లిస్తున్న రేట్లు, కాంటాలు, లారీల కొరతపై ఆరా తీశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకుల మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 10 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినా ప్రభుత్వం కేవలం మారుమూల ఉన్న మాధారం ఒక కొనుగోలు కేంద్రాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందన్నారు. రేలకాయలపల్లి, చీమలపాడు, తొడితలగూడెం, పోలంపల్లి, కమలాపురం రైతులు మాధారం కేంద్రాన్ని వచ్చి మొక్కజొన్న అమ్మకాలు సాగించటం అవస్థలతో కూడుకున్నదన్నారు. దీంతో ప్రయివేటు వ్యాపారస్తులకు అరకొర ధరకు అమ్ముకుంటూ ఆర్థికంగా తీవ్రనష్టపోతున్నారన్నారు. మొక్కజొన్న దిగుబడి 50 క్వింటాళ్లు ఉండగా కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గిరిజనేత ప్రాంతాలలో యధేచ్చగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతమైన కారేపల్లి మండలంలో కేవలం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయటం వివక్షతకు నిదర్శనమన్నారు. మారుమూల గ్రామాల నుండి మాదారం కేంద్రాన్ని మొక్కజొన్న తీసుకరావటం ఖర్చుతో కూడుకున్నదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో హమాలీ ఖర్చు రైతులే భరించాల్సి వస్తుందన్నారు. హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు. లారీ మాముళ్ల పేరుతోబస్తాకు రూ.5 ఇవ్వాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారన్నారు. లారీ దిగుమతికి వారం రోజులు పడుతుందని వెయిటింగ్ ఖర్చుల కోసం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. గోదాంల వద్ద కూడా వసూళ్ల పర్వం సాగుతుందని ఇది అంతా రైతులే భరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఖర్చులు అన్ని చూచుకుంటే ప్రయివేటే నయమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతుకు ఎలాంటి ఖర్చులు లేకుండా మొక్కజొన్న ధాన్యంను ప్రభుత్వం తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో జరిపే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని రైతులను కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మొక్కజొన్న రైతుల ఇబ్బంది, అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రాధాన్యత గురించి కొనుగోలు కేంద్ర వద్ద నుండి రైతుల సమక్షంలో సీపీఐ(ఎం) నాయకులు ఫోన్ ద్వారా వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది జరగకుండా చూడాలని సీఈవో బొల్లు హనుమంతరావు కు సూచించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావ, నాయకులకు తుమోజు రామ్మూర్తి, పాపినేని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, రజిని, కిలారి అప్పారావు, బానోత్ సీతారాములు, ధర్మసోత్ అశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ప్రకటన

కాళేశ్వరం సాగునీటి పథకానికి సంబంధించి పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వెలువరించిన తీర్పును బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు.కమిషన్ నివేదికను ఆధారం చేసుకుని ఎటువంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు స్పష్టం చేసిందని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు.కమిషన్ విచారణ సందర్భంగా ప్రాథమిక న్యాయ సూత్రాలు,నిబంధనలు పాటించలేదని హైకోర్టు తీర్పుపేర్కొన్నదని,దీంతో ఆ నివేదికకు చట్టబద్ధత లేదని తేటతెల్లమైందని ఆయన వివరించారు.ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ఎలాంటి నోటీసులివ్వకుండా కేవలం ఆరోపణలు చేయడం సమంజసం కాదని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు,మాజీ మంత్రి,బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత తన్నీరు హరీష్ రావులపై రాజకీయంగా ఒత్తిడి తెచ్చే దురుద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడడం తీవ్ర అభ్యంతరకరమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం బహుళదశ సాగునీటి పథకంపై నిరాధారమైన కథలు ప్రచారం చేసి కేసీఆర్ గౌరవ ప్రతిష్టలను దెబ్బతీయాలనే కుయుక్తితో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుకు చేపట్టవలసిన



మరమ్మతులను సకాలంలో మొదలుపెట్టకుండా రెండున్నరేళ్లు ఆలస్యం చేసి,తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు ప్రారంభించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ రావులపై చేసిన ఆరోపణలు నిరాధారమని హైకోర్టు తాజా తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్, బీజేపీల వైఖరిలో ఇప్పటికైనా మార్పు రావాలన్నారు.అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తుందనే విశ్వాసానికి హైకోర్టు తీర్పు ప్రబల నిదర్శనమని, పాలకులకిది చెంపపెట్టు వంటిదని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలి.....

**– నిజాన్ని వెలికి తీయాలి అబద్ధాన్ని స్వాగతించవద్దు....**

**– ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలి.....**

**– నిజమైన, అర్హత గల జర్నలిస్టులకు కార్డులు అందాలి.....**

**– డెస్క్ జర్నలిస్టుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.....**

**– మెదక్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్పర్సన్ ,కలెక్టర్ ప్రతిమా సింగ్......**

నిజమైన ,అర్హత గల జర్నలిస్టుల కే అక్రిడేషన్ కార్డు అందాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమాసింగ్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దరఖాస్తులు ఎన్ని వచ్చాయో అని డిపిఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు విధానం, అడిగి



తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న మీడియా ప్రతినిధులకు అక్రిడియేషన్ కార్డుల జారీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ జరగాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా ఒక ప్రధాన వేదికగా ఉంటుందనీ పేర్కొన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందినీ ,అక్రిడిటేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలించి, అర్హత ప్రమాణాలు పూర్తిచేసిన అభ్యర్థులకు మాత్రమే కార్డులు జారీ చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పరిశీలించడంతో పాటు, అవసరమైన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలనీ కమిటీ సభ్యులకు సూచించారు. ఎటువంటి అనర్హులుకు కార్డులు జారీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి, వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మీడియా ప్రతినిధులు సమర్పించే దరఖాస్తుల్లో వృత్తి సంబంధిత ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలనీ తేల్చి చెప్పారు. నకిలీ ధృవపత్రాలు సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు. అక్రిడిటేషన్ కార్డులు పొందిన మీడియా ప్రతినిధులు తమ వృత్తి నైతిక విలువలను పాటిస్తూ, సమాజానికి బాధ్యతాయుతంగా సేవలందించాలన్నారు. ప్రజలకు నిజమైన సమాచారం అందించడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రచారం చేయడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడం వంటి అంశాల్లో మీడియా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలనీ, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలన్నారు.ప్రతి దశలో పారదర్శకతను పాటిస్తూ, ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ భూపాల్, కమిటీ సభ్యులు అశోక్, గోపాల్ గౌడ్, దేవరాజ్, శ్రీధర్, ఫరూక్ హుస్సేన్, శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస చారి, ఏపీఆర్ఓ బాబురావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**పొద్దు తిరుగుడు రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**పొద్దుతిరుగుడు పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**గతంలో లాగే కేంద్ర కోట నుండి రాష్ట్ర కోటకు మార్చే ప్రక్రియలో కొంత ఆలస్యం**

**ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చొరవ తో వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**

అధికారంలో వున్నప్పుడు రైతులను పట్టించుకోకుండా దోచుకొని దాచుకొవడానికె సమయం కేటాయించి అధికారం కోల్పోయాక మాత్రం రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ పొద్దు తిరుగుడు కొనుగోలు విషయంలో బి ఆర్ స్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలిఅనుకోవడం సిగ్గుచేటన్నారు ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ గత బి ఆర్ స్ ప్రభుత్వ హయాంలో చిన్నకోడూరు లో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం లేక రైతులు సిద్దిపేట కు తీసుకువెళితే ట్రాన్స్పోర్ట్ భారం రైతులపై పడొద్దనే ఉద్దేశ్యంతో అప్పటి ఇంచార్జ్ మంత్రి కొండాసురేఖ చొరవతో ఎఫ్ ఎస్ సి ఎస్ అల్లీపూర్ సొసైటీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందాన్నారు. అందులో భాగంగా ఈ సీజన్ లో గతంలో కంటే భిన్నంగా జిల్లాలోనే అత్యధికంగా 1900 వందల ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగు చేస్తే అందుకు అనుగుణంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి ఆదేశాలతో గతంలోకంటే ముందుగానే కొనుగోలు కేంద్రం ప్రాంభించారన్నారు. అంతేకాకుండా మా ఏఎంసీ పాలక వర్గం ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు కేంద్రాన్ని



సందర్శించి రైతులకు లారీలు రాక ఇబ్బంది పడుతున్నారని తెలిసి వెంటనే ఇంచార్జ్ మంత్రి సహకారం తో సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ కోటాలో 2800 క్వింటాల్లు వరకు కొనుగోలు పూర్తి చేసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వ కోటకు డైవర్శన్ చేసే ప్రక్రియ లో బాగంగా గతంలో లాగానే కొంత గ్యాప్ రావడం జరిగిందన్నారు. ఇట్టి పొద్దు తిరుగుడు కొనుగోలు విషయంలో గత బి ఆర్ స్ ప్రభుత్వ హయాంలో హరీష్ రావ్ ఆర్థిక మంత్రి హోదాలో వున్నప్పుడు కూడా పొద్దుతిరుగుడు కొనలేక సుమారు 20 రోజుల పాటు కొనుగోలు నిలిచిపోయిన విషయాన్నీ గుర్తు చేశారు. అంతేకాకుండా మొక్క జొన్న కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించి రైతులకు సిద్ధంగా ఉంచిన ఈ బి ఆర్ స్ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. హరీష్ రావ్ కు రైతులపై చిత్త శుద్ధి ఉంటే ఇప్పటికైనా ఎఫ్ ఎస్ సి ఎస్ అల్లీపూర్ సొసైటీ లో మందు బస్తాల కొనుగోలు మరియు రైతుల రుణాలు జమ విషయంలో తన అనుచరుడు అయిన చైర్మన్ సుమారు 50 లక్షల అవినీతి చేశాడు. అని కాంగ్రెస్ కార్యకర్తలు అయినా మేము పిర్యాదు చేసి ధర్నాలు చేస్తే విచారణ చేసి అవినీతి జరిగిందని అధికారులు తెల్చినప్పటికి కమిటీ ని రద్దు చేసి సొమ్ము రికవరీ చేయకుండా అడ్డుకోవడం హరీష్ రావ్ సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు. అంతేకాకుండా రైతుల సొమ్ముతో ఏఎంసి మార్కెట్ ఆఫీస్ 2017 లో సుమారు 60 లక్షల రూపాయలతో బి ఆర్ స్ నాయకుల కాంట్రాక్టర్ లబ్ధికోసం ఇష్టనుసారంగా నిర్మిస్తే అది చిన్నపాటి వర్షానికి ఉరిస్తే దానిని ఇప్పటికే రెండు సార్లు మరొక 15 లక్షల తో సరి ఘనత హరీష్ రావ్ కు అతని అనుచరులకె దక్కతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పై బురద జల్లుడు రాజకీయలు మానుకొని సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందాన్నారు. పొద్దుతిరుగుడు రైతులు అధైర్యపడొద్దని కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని చివరి గింజ వరకు కొంటుందని ఈ విషయం ఇంచార్జ్ మంత్రి తో మాట్లాడితే ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే కొనుగోలు చేపట్టేలా చూస్తనని హామీ ఇచ్చారాన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్ డైరెక్టర్లు వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి,, భూపతి రెడ్డి ,అశోక్ గౌడ్ , లక్ష్మి, రాజు ,ఎండి సలీం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరుశు రాం, గ్రామ అధ్యక్షులు గొట్టిపర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరు మోటార్లను ఆన్ చేసిన..... - నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి....

కొల్చారం మండల కేంద్రంలో ఒకటో వార్డు, ఐదవ వార్డులలో నీటి సమస్య నివారణ కోసం నూతనంగా రెండు బోరుబావులం తవ్వించి వాటిలో సింగల్ ఫేస్ మోటర్లు పెట్టిన సందర్భంగా బుధవారం నాడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ దేవనగారి శేఖర్ గారి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి మోటార్లను స్విచ్ ఆన్ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, అంసానిపల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్, జలాల్పూర్ సర్పంచ్ దేవ్ సింగ్, ఉప సర్పంచ్ వెంకట నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఏల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, వసంతం, ఉపసర్పంచ్ సుధాకర్, అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్ పాషా, కొల్చారం గ్రామ





శాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొల్చారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ‘సమున్నత’ విద్య!




యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ప్రతిపాదించిన అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్‌ఒసిఎఫ్) విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడటమే తప్ప వేరేమీ కాదు. ప్రముఖ విద్యావేత్త, చరిత్రకారిణి రొమిలా థాపర్ వ్యాఖ్యానించినట్టు ఎల్‌ఒసిఎఫ్ విద్య నాణ్యతను పలుచన చేయడాన్ని సూచిస్తుంది. ఈ ముసాయిదా, ఉన్నత విద్యలో విద్యార్థులను ప్రశ్నలు %-% జవాబుల ఫార్మాట్లకే పరిమితం చేస్తుందని, విద్యార్థుల్లో క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తడాన్ని ప్రోత్సహించడానికి బదులుగా బట్టీపట్టే విధానంగా మార్చే ప్రమాదం ఉందని ఆమె చేసిన హెచ్చరికను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలి. ఏం బోధించాలి.. ఏం పరిశోధించాలి అనే నిర్ణయాలు ఆయా యూనివర్సిటీలదే తప్ప ప్రభుత్వమో లేదా మరేదైనా సంస్థ పైనుండి పెత్తనం చేస్తామనడం తగదు. ప్రతి విభాగంలోనూ ఏం బోధించాలి, ఎలా బోధించాలి అనేది ఆయా యూనివర్సిటీ సిలబస్, కరిక్యులమ్ వంటివాటిపై ఆధారపడి ఉంటుంది తప్ప ప్రభుత్వం నిర్దేశించకూడదు. అవి విద్యా రంగ నిపుణులు, అత్యాధునిక జ్ఞానం కలిగిన వారికి సంబంధించినవే కానీ పాలనా వ్యవహారాల్లో తలమునకలైవుండే రాజకీయ నేతలకు కాదు. అకడమీషియన్లు చేయాల్సిన పనులు బ్యురోక్రాట్లు లేదా పొలిటీషియన్లు చేయాలనుకోవడం మూర?త్వమే అవుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఎవరికైనా చిన్నప్పుడు చదువుకున్న ‘కుక్క-గాడిద’ కథ గుర్తుకొస్తుంది. యుజిసి ముసాయిదా పత్రంలో, ‘ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్’పై స్పష్టత లేకపోవడం, విద్యాపరమైన భాగం లేకపోవడం అభ్యంతరకరమైన విషయం.

ఈ భావన ఏమిటో వివరించేందుకు సరైన నిర్వచనం లేదా విశ్లేషణాత్మక ఫ్రేమ్‌వర్క్ కూడా లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. పైపెచ్చు ‘ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్’ను హిందూ సహకార అంశం అన్న భావనను యుజిసి ముందుకు తేవడం దారుణం. ఇటువంటి అంశాలపై విధానపరమైన ముసాయిదాలను విశ్వవిద్యాలయాలకు పంపేటపుడు విద్యావిషయక ప్రాధాన్యతే కీలకమైనదిగా ఉండాలి. అలా కాకుండా ఒక భావజాలాన్ని బలవంతంగా రుద్దేందుకు యత్నించడం అధికార దుర్వినియోగమే అవుతుంది. సింధు లోయ నాగరికత సహా భారత దేశ చరిత్ర, రెండు శతాబ్దాలపాటు వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన మహోద్యమం గురించిన అంశాలు ఎన్నో వున్నాయి. చరిత్ర, సంస్కృతి మాత్రమేగాక యావత్ విద్యావిషయక అంశాలపై శాస్త్రీయత ప్రాతిపదికగా పరిశోధనలు, విశ్లేషణలూ జరగాలి. అందుకు విశ్వవిద్యాలయాలు అత్యున్నత స్థాయి వేదికలు కావాలి. అక్కడ విశ్వవ్యాపితమైన లౌకిక భావనలు పరిఢవిల్లాలి తప్ప అవి సంకుచితత్వంతో కునారిల్లరాదు. ఉన్నత విద్యా రంగంలో భారత్ ఎన్నో మైలురాళ్లను దాటింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే అభివృద్ధి చేసిన ఐఐటిలు ప్రపంచ ఖ్యాతిని ఆర్జించాయి. వైద్య పరిశోధనలో ఎయిమ్స్ ప్రముఖమైన సంస్థ. నాటి ఆర్యభట్టు నుండి ఈనాటి ఇస్రో వరకు భారత ఖ్యాతి దిగంతాలు వ్యాపించినదే! వివిధ రాష్ట్రాలలోని అనేక విశ్వవిద్యాలయాలు పేరెన్నికగన్నాయి. విద్యా నైపుణ్యాలను వృద్ధిగావించడమే పరమావధిగా నడుస్తున్న ఉన్నత విద్యా రంగంలో జోక్యం చేసుకోవడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల ద్వారా సకల ప్రయత్నాలూ చేస్తోంది. వివిధ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సెలర్ల హోదాలో గవర్నర్లు అటువంటి కుట్రలకు పాల్పడడం జగమెరిగిన సత్యం. ఉన్నత విద్యారంగాన్ని మతతత్వ పూరితం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగానే యుజిసి తాజాగా ఎల్‌ఒసిఎఫ్ ముసాయిదాను రాష్ట్రాలకు పంపింది. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడే ప్రయత్నాలను విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, ఈ రంగంలోని వారంతా ఒక్కటై తిప్పికొట్టాలి. విశ్వవిద్యాలయాలను, ఉన్నత విద్యను సమున్నతంగా నిలపడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ సాగాలి.

# సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

# చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ-కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న-సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్-టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ-పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్టులనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రేపటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

## విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.



# వేసవిలో పేదల దాహార్తి తీర్చేందుకే రత్నగిరి ఫౌండేషన్ అంబలి కేంద్రం..

## మెదక్ లో భారీ రాజకీయ పరిణామం



మ్యానంపల్లి రోహిత్ మరోసారి చక్రం తిప్పారు

మెదక్ రాజకీయాల్లో కీలక మార్పుకు దారితీసే విధంగా, బీఆర్ఎస్ పార్టీకి మరో పెద్ద షాక్ తగిలింది. వార్డ్ 27 కౌన్సిలర్ అస్త్రగల్ల రాణి బాలరాజు గారు, ఈరోజు కొంపల్లి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మ్యానంపల్లి హనుమంత్ రావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ పరిణామం ఎమ్మెల్యే మ్యానంపల్లి రోహిత్ గారి ప్రభావం రోజురోజుకీ పెరుగుతోందని స్పష్టం చేస్తోంది. ఆయన నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ చర్యలు స్థానిక ప్రజాప్రతినిధులను ఆకర్షిస్తున్నాయి. పార్టీలో చేరిన అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ, రోహిత్ గారి అభివృద్ధి దృష్టి, సామాజిక సేవా కార్యక్రమాలు తనను ప్రభావితం చేశాయని తెలిపారు. ప్రజల కోసం ఆయన చేస్తున్న కృషి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. వరుసగా జరుగుతున్న మార్పులు, కాంగ్రెస్ వైపు పెరుగుతున్న మద్దతుతో మెదక్‌లో బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా కూడా ఈ ప్రభావం కనిపించే అవకాశముందని భావిస్తున్నారు. ఇది రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక మలుపుగా మారింది.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

**- ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు బస్సులు నడిచేలా చొరవ చూపాలి**

**- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశం**



ఆర్టీసీ సిబ్బంది సమ్మెకు పిలుపునివ్వడంతో బస్సులు బంద్ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి బస్సులు నడిచేలా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళా సంఘాలకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. ఆర్టీసీ సమ్మె కారణంగా బస్సులు నడవకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా సకాలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో బస్సులను నడిపేలా చూడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల అవసరాలను గుర్తించి ప్రజలను ఇబ్బందులకు గురికాకుండా చూసి అవసరమైన ఏర్పాట్లు చేస్తుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు ప్రత్యమ్నయంగా బస్సులు నడిచే విధంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అన్నదాతకు వెన్నుదన్నుగా ప్రజా ప్రభుత్వం

రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల
నిధులు విడుదల చేసిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు
45,11,947 మంది రైతులకు రూ.2,206.06 కోట్లు జమ
మొత్తం 36,76,766 ఎకరాలకు రైతుభరోసా జమ

## ఘనంగా ప్రారంభించిన యువ నాయకులు రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ జూపల్లి అరుణ్...









ప్రతి వేసవిలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం మరియు చలివేంద్రాన్ని రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ గారు నేడు కొల్లాపూర్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ముందు ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి వారు ఘనంగా ప్రారంభించారు...ఈ సందర్భంగా జూపల్లి అరుణ్ గారు మాట్లాడుతూ వేసవి లో ఎండల తీవ్రతల నేపథ్యంలో పేదలు,కూలి పని చేసుకునేవారు పట్టణానికి పనుల నిమిత్తం వచ్చే పేద ప్రజల దాహార్తి తీర్చడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఇలాంటి సేవా కార్యక్రమాలు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని నిరుపేద ప్రజల అభ్యున్నతికి రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ వివిధ వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు జూపల్లి యువసేన నాయకులు రత్నగిరి ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# రైతు పక్షపాతి మన ప్రభుత్వం

**- సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్**

**- ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ**

**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**





నేలకొండపల్లి : రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం నేలకొండపల్లిలో నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు.

**- అన్నదాతకు అండగా నిర్ణయాలు**

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. నాడు వరి వేస్తే ఉరి అన్న పాలకులకు భిన్నంగా, నేడు సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. రైతులు పండించిన పంటను విక్రయించిన వెంటనే, ఆలస్యం లేకుండా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని వివరించారు.

**- మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్**


ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేరుస్తోందని పొంగులేటి స్పష్టం చేశారు. గత పాలకులు ఐదేళ్లలో చేయలేని రుణమాఫీని, తమ ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్లు విడుదల చేసి 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసిందని గుర్తు చేశారు. గతంలో రైతు బంధు కింద రూ. 10 వేలు అందిస్తే, ప్రస్తుతం రైతు భరోసా ద్వారా రూ. 12 వేలు అందిస్తున్నామన్నారు.

**- విస్తృతంగా గోదాముల నిర్మాణం**



రైతులు పండించిన పంటను భద్రపరుచుకునేందుకు వీలుగా రాష్ట్రంలో గోదాముల సామర్థ్యాన్ని 200 శాతం మేర పెంచేలా కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రైవేటు రంగానికి దీటుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కోల్డ్ స్టోరేజీలను నిర్మించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలను అప్పుల భారం ఉన్నప్పటికీ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.






# హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు




కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది
నోటీసుల అంశం కేవలం టెక్నికల్ మాత్రమే
అవకతవకల అంశం ఎక్కడా కొట్టివేయలేదు
కమిషన్ వ్యాఖ్యలు ఇన్ ఆపరేటివ్ గా మారింది
సీబీఐ విచారణకు ఎలాంటి అడ్డంకి లేదు
విజిలెన్స్ ఎన్‌డీఎస్‌ఏ ఘోష్ నివేదికలు లోపాలు బహిర్గతం అయ్యాయి
మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పెద్ద ఉదాహరణ
లక్ష కోట్ల ప్రాజెక్ట్ మూడు ఏళ్లకే దెబ్బ తింది అంటే
డిజైన్ నిర్మాణ నిర్వహణలో భారీ లోపాలు
బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు
--- మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి




నేడు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం..మనందరి భారాన్ని మోస్తున్న భూ తల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది.

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా భూమిని కాపాడుకునేందుకు,కాలుష్యం రహిత సమాజం దిశగా ప్రతి ఒక్కరం అడుగు వేద్దాం.

నేనావత్ బాలు నాయక్
శాసనసభ్యులు-దేవరకొండ



నల్లగొండ జిల్లా
నకేరేకల్ నియోజకవర్గం

నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులకు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ,కార్యకర్తలకు,సర్పంచులకు తెలియజేయునది

తేదీ అనగా 23-05-2026 గురువారంనాడు మధ్యాహ్నం 03:00 గంటలకు,నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా గుడిఆవరణలోని ఫంక్షన్ హాల్ లో..నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడుతుంది..ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్‌డనకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులైన శ్రీ వేముల వీరేశం గారు పాల్గొననున్నారు..కావున అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,సర్పంచ్,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు,నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు,చీూఖ× నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,అందరూ సమయానికి తప్పనిసరిగా హాజరై..

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది..

ఇట్లు..
బత్తుల ఉషయ్య
నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

## మందుల సామేల్, తుంగతుర్తి ఎమ్మెల్యే సీఎల్పీ మీడియా సెంటర్


దొంగతనం చేసిన వాడే దొంగా దొంగా అని అరిచినట్లుగా హరీష్ రావు తీరు ఉంది ..
తెలంగాణ ఉద్యమం 2000 సంవత్సరం లో పుట్టలేదు.. 1952 లోనే తెలంగాణ ఉద్యమానికి బీజం పడింది.. 1956 లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమయంలోనే తెలంగాణ వాదాన్ని వినిపించారు.. నేనే తెలంగాణ తెచ్చానని, మా మమ తెలంగాణ తెచ్చారని ఇప్పుడు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారు..
వేలాది మంది అమరువీరుల త్యాగం వల్లనే తెలంగాణ వచ్చింది..
నిరాహారదీక్ష ఆపేస్తే గద్దర్ ప్రశ్నిస్తే కేసీఆర్ మళ్లీ దీక్ష చేశారు..
తెలంగాణ అమరువీరుల త్యాగాన్ని చూసి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది.. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబం సంచులు సర్దుకుంది.. అసెంబ్లీకే కేసీఆర్ రావడం లేదు.. ఇక తెలంగాణలో మీరు అధికారంలోకి వస్తారా..? గతం ప్రభుత్వంలో ఆర్టీసీ సమ్మె కారణంగా కార్మికులు చనిపోయారు.. ఆర్టీసీ లో సమ్మెను బీఆర్ఎస్ నాయకులు ప్రోత్సహిస్తున్నారు.. స్మశాన వాటికలు, బొందలు గడ్డలు తప్ప బీఆర్ఎస్ హయాంలో చేసింది ఏమీ లేదు.. దేశంలోనే నెంబర్ 1 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన సాగుతోంది.. రేవంత్ రెడ్డిని చూసి బీఆర్ఎస్ నాయకులకు కళ్ల మంట.. గుంట నక్క ఢిల్లీకి పోయిందని కవితనే హరీష్ రావు గురించి చెపుతోంది.. ముఖ్యమంత్రి పైన హరీష్ రావు చేసే విమర్శలను ప్రజలు నమ్మరు.. మళ్లీ




రాజ్యాధికారం కాంగ్రెస్ పార్టీదే.. సమిష్టి నాయకత్వంలో మా ప్రభుత్వం నడుస్తోంది.. ఆర్టీసీ కార్మికులు మంది మాటలు నమ్మొద్దు..
అధికారం పోగానే బీఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ కార్మికులు, ఆశా వర్కర్లు , నిరుద్యోగులు గుర్తుకు వచ్చారు.. కేసీఆర్ కు ఆరోగ్యం బాగాలేదు.. కొడుకు, అల్లుడు , బిడ్డ ఇబ్బంది పెడుతున్నారు..బీఆర్ఎస్ పగటి కలలు ఆపాలి.. కాంగ్రెస్ పార్టీ కష్ట జీవుల పార్టీ.. భూములు, ఇళ్లు ఇచ్చింది, ప్రాజెక్టులు కట్టింది, పారిశ్రామిక వాడులు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ.. పరిశ్రమ ఏర్పాటు కాలేదు.. తెలంగాణకు ముందు, తెలంగాణ వచ్చాక కల్వకుంట్ల ఆస్తులు ఎన్నో చెప్పాలి.. తెలంగాణ ఉద్యమకారులకు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారు..

# తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

గారి తేది: 23.04.2026 గురువారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.




1. ఉదయం 9:30 గంటలకు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మోత్కూర్ యందు ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో టాపర్స్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం వీూజ,దీ×ూజ గ్రూప్ ల విద్యార్థినిలను సన్మానించే కార్యక్రమంలో పాల్గొంటారు.
2. ఉదయం 10.00 గంటలకు అడ్డగూడూరు మండలం కశీచనపల్లి గ్రామంలోనీ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో టాపర్స్ ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ వీూజ, దీ×ూజ గ్రూపుల విద్యార్థినిలను సన్మానించే కార్యక్రమంలో పాల్గొంటారు.
3. ఉదయం 10:30 గంటలకు అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాలువ గ్రామంలో శ్రీమతి చింత ధనమ్మ, మల్లయ్య మరియు శ్రీమతి శివకోటి స్రవంతి ,వేణు గారల నూతన ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొంటారు.
4. ఉదయం 11:30 గంటలకు నాగారం మండల కేంద్రంలో శ్రీమతి చిప్పలపల్లి జయమ్మ బినరసయ్య గారల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొంటారు.
5. మధ్యాహ్నం 12:30గంటలకు జనగాం మండలం వడ్లకొండ గ్రామం మాజీ సర్పంచ్ శ్రీమతి గోళ్ళ శారద గారి కూతురు వివాహ వేడుక జరిగే జనగామలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు మండల అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీని కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ూూజూ చైర్మన్లు డైరెక్టర్లు, సేవాదళ్,×చీుఖజ,చీూఖ×సోషల్ మీడియా ,గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది...

## ప్రజలకు విజ్ఞప్తి




ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో నీటి అవసరం గణనీయంగా పెరిగింది. ఎండల తీవ్రత కారణంగా చెరువులు, కుంటలు,జలాశయాలు ఎండిపోతున్నాయి. అలాగే ఎండాకాలంలో బోర్‌వెల్‌లలో కూడా నీటి మట్టం తగ్గిపోవడం సహజంలి
జీహెచ్‌ఎంసీ నీటి సరఫరా కూడా తగ్గడంతో నీరు రావడం లేదు. అనే అభిప్రాయం ఏర్పడుతోంది. కానీ వాస్తవానికి, గతంలో వర్షాకాలంలో బోర్‌వెల్ నీరు మరియు జీహెచ్‌ఎంసీ నీరు సమపాళ్లలో అందుబాటులో ఉండటం వల్ల నీటి ఎద్దడి పెద్దగా కనిపించలేదు

ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో బోర్‌వెల్‌లు పనిచేయకపోవడంతో, జీహెచ్‌ఎంసీ నీటిపై ఆధారపడటం పెరిగింది
అందువల్ల అందరికీ సరిపడా నీరు అందించడం కష్టంగా మారుతోంది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఒక్కరూ నీటిని జాగ్రత్తగా వినియోగించి, వృథా కాకుండా చూసుకోవాలని మనవి ఏప్రిల్, మే నెలల్లో నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలి.ఇది మనందరి బాధ్యత.

ప్రజా సమస్యల విషయంలో నిత్యం ప్రజలకు అందుబాటులో అందుబాటులో ఉండే మీ ప్రజాస్పందన
మీ గాదె శివ
కాంగ్రెస్ పార్టీ నాయకుడు
వసంతనగర్ డివిజన్,కుకట్పల్లి



అన్వేషనేత్రం

# క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం








అన్వేషనేత్రం ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగిన ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన అనేక వంతెనలకు ఇప్పటికీ అప్రోచ్ రోడ్లు లేకపోవడం వల్ల అవి ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడడం లేదన్నారు. కోట్ల రూపాయలతో నిర్మించిన వంతెనలు అప్రోచ్ రోడ్లు లేక నిరుపయోగంగా ఉండటం సరికాదని, పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జూన్ 8లోపు అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వివిధ శాఖలు 1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు ఆర్థిక శాఖకు పంపాలని, సరైన విధానంలో ప్రతిపాదనలు అందితే ఆమోద ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని మంత్రి పేర్కొన్నారు. దీంతో పనులు ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభించే అవకాశం ఉంటుందని అన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని తాను ప్రతి వారం ప్రత్యేకంగా సమీక్షిస్తానని, టెండర్లు పిలవడం నుంచి పనులు పూర్తి చేసే వరకు ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు..






మురికి కూపంగా మారిన మూసీ నది వల్ల వస్తున్న రోగాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు.. ఈ కలుషిత నీరు దామరచర్ల,వాడపల్లి,వరకు ప్రవహిస్తూ నల్గొండ ప్రజల ప్రాణాలను తోడేస్తోంది..మా ప్రాంతానికి శాపంగా మారిన మూసీని శుద్ధి చేసి,నల్గొండకు కొత్త జీవం పోయాలని మేము చూస్తుంటే,కేసీఆర్ గారు రాజకీయాల కోసం అడ్డుపడటం అత్యంత అన్యాయం.. రాజకీయ స్వార్థంతో నల్గొండ ప్రజల భవిష్యత్తును అంధకారం చేయొద్దు..మూసీ ప్రక్షాళనను అడ్డుకోవడమంటే వేలాది మంది ప్రాణాలతో చెలగాటం ఆడటమే..మా బతుకులు బాగుపడాలంటే మూసీ ప్రక్షాళన జరిగి తీరాల్సిందే..దీనిని అడ్డుకునే ఎవరినీ ప్రజలు క్షమించరు..

## ధాన్యం కొనుగోలుపై సమీక్ష



నకిరేకల్ నియోజకవర్గం అన్వేషనేత్రం ప్రతినిధి

ఈ రోజు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి మండలాల రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:- రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తూకం, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు సమయానికి డబ్బులు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు..





నకిరేకల్ నియోజకవర్గం :-

నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు చిట్యాల నిర్మల కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కేతపల్లి మండల కేంద్రానికి చెందిన మున్న నాగయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన అనేక వంతెనలకు ఇప్పటికీ అప్రోచ్ రోడ్లు లేకపోవడంతో అవి ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. సరైన విధానంలో ప్రతిపాదనలు పంపితే ఆమోద ప్రక్రియ వేగవంతమవుతుందని, పనులు త్వరగా ప్రారంభమవుతాయని తెలిపారు. వివిధ శాఖలు 1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు ఆర్థిక శాఖకు పంపాలని, వాటిని సబ్ కమిటీలు చర్చించి తక్షణమే ఆమోదం తెలుపుతాయని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.

# గోబెల్స్ ప్రచారం

నకిరేకల్ నియోజకవర్గం అన్వేషనేత్రం ప్రతినిధి



క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :-కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి తప్పుబడుతూనే ఉందని అన్నారు. తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందో అనే భయంతో కోర్టును ఆశ్రయించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని, దానిపై కొన్ని అంశాలపై కోర్టు స్టే తెచ్చుకుని ఇప్పుడు కేసు మొత్తం గెలిచినట్లుగా గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కొన్ని అంశాలపై చర్యలు తీసుకోవద్దని మాత్రమే హైకోర్టు సూచించిందని స్పష్టం చేశారు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన నాణ్యత లోపాలు, నిర్మాణ లోపాల కారణంగా ప్రాజెక్టుకు భారీ నష్టం జరిగిందని, వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బాధ్యత వహించాల్సింది వారే కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడం అంటే అసలు దొంగలు ఎవరో తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు అవసరమైతే సీబీఐ దర్యాప్తు కూడా చేపట్టాలని ఈ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈ అవినీతికి ఎవరు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా గారు కూడా గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ నేతలు ఏటీఎంలా ఉపయోగించుకున్నారని వ్యాఖ్యానించారని, ఆ మాట వాస్తవమా కాదా అనేది ప్రజలే గమనించాలని అన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం కూడా తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి దోచుకుని దాచుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇప్పుడు అహంకారంతో మాట్లాడడం సమంజసంగా లేదని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఆ పార్టీ నాయకునికి గుణపాఠంగా నిలవాల్సి ఉండగా, ఆయనకు ఇంకా జ్ఞానోదయం అయినట్లు లేదని అన్నారు. కమిషన్ల కోసం, స్వప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రజల సొమ్మును దోచుకున్నారనేది తన విమర్శ మాత్రమే కాదని, ఇది ప్రజల్లో బలంగా ఉన్న అభిప్రాయమని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు మా ప్రభుత్వ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

## ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

నకిరేకల్ నియోజకవర్గం

"వరల్డ్ ఎర్త్ డే" సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నుండి మెయిన్ సెంటర్ వరకు




నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి మనిషి ఒక చెట్లు నాటడం,అంతే కాకుండా ఇతరలతో నాటించడం మనము అలవరుచుకోవడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అనేకమంది మహిళలు స్కూల్ పిల్లలు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు




## దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి నా భాధ్యత ..ఎమ్మెల్యే బాలు నాయక్

పట్టణంలో బంజారా భవనం పక్కన తాపీ మేస్త్రీ కార్మిక సంఘ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన.. అనంతరం 20వ వార్డులో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించి దేవరకొండ అభివృద్ధిపై మాట్లాడిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సుమారు 30 కోట్ల నిధులతో, అన్ని





వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు మొదలై కొన్ని వార్డులలో పూర్తి అయినవి. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి కానీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడమే నా భాధ్యత. దేవరకొండ నియోజకవర్గం వ్యవసాయ రంగంలో అభివృద్ధి కొరకు ఏదుల నుండి డిండికి 1800 కోట్లతో ప్రాజెక్టు మరియు ఎస్ఎల్బీసి ప్రాజెక్టు కూడా జూన్ 2028 నాటికి ఈ ప్రజా ప్రభుత్వమే పూర్తి చేస్తుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించబోతున్నాం. అలాగే దేవరకొండ పట్టణంలోని ప్రజలకు 30-40 సంవత్సరాల వరకు తాగునీరు ఇబ్బంది లేకుండా చేస్తాం. పట్టణంలోని 20వ వార్డు స్వర్ణకారి వీధిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలిస్తూ, వారు ఏర్పాటుచేసిన వేదికలో మాట్లాడ



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట





# ఐపీఎల్ 2026 ఫైనల్ వేదిక ఫిక్స్..

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌కు ఏ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందనే ఉత్కంఠకు దాదాపు తెరపడింది. ఫైనల్ మ్యాచ్ వేదిక గురించి అధికారిక ప్రకటన రాకముందే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టాడు. ఈ ఏడాది జరిగే ప్రతిష్టాత్మక టైటిల్ పోరుకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు అతడు స్పష్టం చేశాడు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ ఏడాది ఐపీఎల్ షెడ్యూల్‌ను రెండు దశల్లో విడుదల చేసిన విషయం క్రీడాభిమానులకు తెలిసిందే. అయితే, ప్లేఆఫ్స్ తో పాటు ఫైనల్ మ్యాచ్‌ల వేదికలను బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, శనివారం మధ్యాహ్నం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ చేసిన వ్యాఖ్యలు ఫైనల్ వేదికపై పూర్తి స్పష్టతనిచ్చాయి. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూ ఐకానిక్ గ్రీన్ జెర్సీ ధరించి టాస్ కోసం వచ్చిన పాటిదార్ మాట్లాడుతూ.. "చిన్నస్వామి స్టేడియాన్ని మాకు ఎవరూ బద్దలు కొట్టలేని కోటగా మార్చేందుకు చాలా ప్రణాళికలు రచించాం. ఈ ఏడాది ఫైనల్ మ్యాచ్ ఇక్కడే జరగనుందని మాకు ముందే తెలుసు. అందుకే మా సొంత మైదానంలో జరిగే అన్ని మ్యాచ్‌లలో తప్పక గెలవాలని బరిలోకి దిగుతున్నాం" అని ఎంతో ధీమాగా చెప్పాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ.. తమ సొంత అభిమానుల మధ్య టైటిల్‌ను కాపాడుకునే అద్భుతమైన అవకాశం దక్కించుకోనుంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో ఆడుతున్న ఆర్సీబీ ఈ సీజన్‌లో అన్ని విభాగాల్లోనూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటివరకు వారు ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఏకంగా నాలుగు అద్భుత విజయాలు నమోదు చేసి తమ సత్తా చాటింది. ఇందులో ముఖ్యంగా మూడు విజయాలు తమ సొంతగడ్డ చిన్నస్వామి స్టేడియంలోనే రావడం విశేషం. సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ లాంటి అత్యంత బలమైన జట్లపై ఆర్సీబీ ఘన విజయాలు సాధించింది. ఆటగాళ్లంతా సమష్టిగా రాణిస్తుండటంతో తమ హోమ్ గ్రౌండ్‌లో విజయపరంపరను కొనసాగిస్తామని పాటిదార్ గట్టి నమ్మకంతో ఉన్నాడు. ప్రస్తుత లీగ్ దశలో ఆర్సీబీకి చిన్నస్వామి స్టేడియంలో మరో రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్, కేఎల్ రాహుల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్లతో ఆర్సీబీ తలపడనుంది.




# అభిషేక్ శర్మ విశ్వరూపం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న 27 మ్యాచ్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 15 బంతుల్లోనే అద్భుతమైన అర్ధ శతకం సాధించి, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇందులో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. సొంతగడ్డపై హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు అభిషేక్ శర్మ చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలు, భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏ బౌలర్ వేసినా బంతిని మైదానం వెలుపలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 15 బంతుల్లోనే తన అర్ధ శతకాన్ని పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ తో పవర్ ప్లే లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. బంతిని ఎదుర్కొన్న ప్రతిసారీ ఎంతో ఆత్మవిశ్వాసంతో కనిపించిన ఈ యువ ఎడమచేతి వాటం బ్యాటర్.. మైదానం నలుమూలలా అద్భుతమైన షాట్లు ఆడాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఎంత పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగినా, అభిషేక్ తుఫాను ముందు ఆ వ్యూహాలేవీ పనిచేయలేదు. స్పిన్నర్లు, పేసర్లు అనే తేడా లేకుండా అందరినీ దారుణంగా శిక్షించాడు. బంతి పడటమే ఆలస్యం అన్నట్లుగా కళ్లు చెదిరే కట్ షాట్లు, కవర్ డ్రైవ్ లు, భారీ సిక్సర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని బ్యాటింగ్ దాటికి ఫీల్డింగ్ ఎక్కడ పెట్టాలో అర్థం కాక చెన్నై నాయకత్వం తలపట్టుకుంది. ప్రతి బంతినీ బౌండరీ లైన్ దాటించాలనే కసితో ఆడిన అభిషేక్, క్రీడాభిమానులకు అసలు సిసలైన టీట్వంటీ వినోదాన్ని పంచాడు.

# ఐసీయూలో చేరిన షాపూర్ జాద్రాన్

ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్ షాపూర్ జద్రాన్ తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు ప్రస్తుతం ఈ ఫాస్ట్ బౌలర్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. పాకిస్తాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్ ఆసుపత్రిలో షాపూర్ జద్రాన్ ఉన్న కొన్ని ఫోటోలను షేర్ చేసి, అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. తాను జద్రాన్ సోదరుడితో మాట్లాడానని, అతడి ఆరోగ్యం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని షాహిద్ అఫ్రిది పేర్కొన్నాడు. 38 ఏళ్ల షాపూర్ జద్రాన్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో అతడ్ని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్గాన్ క్రికెటర్ డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నాడు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఉమర్ అక్మల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో షాపూర్ జద్రాన్ ఫోటోలను షేర్ చేశాడు. ఇది చూసిన ఆఫ్గాన్ క్రికెటర్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. అతడె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఉమర్ అక్మల్ ఎక్స్ ఖాతాలో షాపూర్ జద్రాన్ ఫోటోను షేర్ చేస్తూ భావోద్వేగానికి లోనయ్యాడు. షాపూర్ జద్రాన్ సోదరుడు నాకు స్నేహితుడు లాంటివాడు. క్రికెటర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని' పోస్ట్ చేశాడు. షాహిద్ అఫ్రిది కూడా షాపూర్ జద్రాన్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. ఫోన్‌లో జద్రాన్ సోదరుడితో మాట్లాడానని అఫ్రిద్ తెలిపాడు. ఆ కుటుంబానికి తమ మద్దతు ఉంటుందన్నాడు.'షాపూర్ జద్రాన్ సోదరుడితో ఫోన్‌లో మాట్లాడాను. ఆఫ్టాన్ బౌలర్ పరిస్థితి గురించి విని చాలా బాధపడ్డాను. అతడు ఎల్లప్పుడూ మైదానంలో పోరాడే యోధుడు. ఈ కష్టాన్ని కూడా పోరాడి గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. మీరు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని అఫ్రిద్ తన పోస్టులో రాసుకొచ్చాడు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA

# యూత్ మూవీకి రిషబ్ శెట్టి ఫిదా

ఇటీవల విడుదలై మంచి ఆదరణ సొంతం చేసుకుంటోంది 'యూత్' మూవీ. ఇప్పటికే దీనిపై ఎంతోమంది సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా.. తాజాగా రిషబ్‌శెట్టి కూడా దీనికి ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. చాలాకాలం తర్వాత, ఒక సినిమా చూస్తున్నంతసేపు నేను నవ్వుతూనే ఉన్నాను. 'యూత్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలున్నాయి. తల్లిదండ్రులకు ఇచ్చిన గొప్ప బహుమతి 'యూత్'. తెరపై నటీనటులంతా చాలా సహజంగా కనిపించారని రిషబ్ అన్నారు. దర్శకుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన రిషబ్ (ఖీతిబరజీశి ÷ూఠ।బిబా).. సినిమా రంగానికి కెన్ కరుణాస్ ఒక గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. 'యూత్' కథేంటంటే..: మధ్యతరగతి కుటుంబానికి చెందిన టీనేజర్ ప్రవీణ్ (కెన్ కరుణాస్). అతడి అల్లరి పనుల వల్ల స్కూల్‌లో ఏ అమ్మాయి తనవైపు కన్నెత్తి కూడా చూడదు. కానీ, ప్రవీణ్ మాత్రం తన స్కూల్ లైఫ్ పూర్తయ్యేలోపు ప్రేమించాలన్న లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తుంటాడు. ఈ క్రమంలోనే గంగవల్లి (అనీషా అనిల్ కుమార్), ప్రేషిక (మీనాక్షి దినేష్), సోనాల్ (ప్రియాన్షీ యాదవ్) తన జీవితంలోకి వస్తారు. మరి ఆ ముగ్గురి వల్ల ప్రవీణ్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ప్రేమ, బ్రేకప్, అవమానాలు లాంటి అనుభవాలతో అతడు నేర్చుకున్న జీవిత పాఠమేంటి? ఈ ప్రయాణంలో తన తల్లిదండ్రులు ఉన్నికృష్ణన్ (సూరజ్ వెంజరమూడు), సరోజ (దేవదర్శిని) పాత్రలకి ఉన్న ప్రాధాన్యం ఏంటి? వారి కలల్ని హీరో నెరవేర్చాడా? అన్నది మిగిలిన కథ.





# బాబూబా మోహన్‌కు రేలంగి అవార్డు

హాస్యనటచక్రవర్తి పద్మశ్రీ రేలంగి అవార్డును నటుడు డా.బాబుమోహన్ అందుకున్నారు. 41ఏండ్ల నటజీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫార్మ్ అండ్ భారత్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆయనకు ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, నాగబాల సురేశ్, నటుడు రాంకీ, 30ఇయర్స్ పృథ్వీరాజ్ తదితరులు అతిథులుగా పాల్గొని తెలుగు సినిమాకు బాబుమోహన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. బాబుమోహన్ మాట్లాడుతూ 'రేలంగి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ 41ఏండ్ల నట జీవితంలో నన్ను పోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవార్డుల కంటే ప్రజల ఆశీస్సులే గొప్ప దీవెన. ఇక 'పద్మ' అవార్డు వస్తే సంతోషం. రాకపోయినా ఫర్వాలేదు' అని బాబుమోహన్ అన్నారు.



# హోంబలే నుంచి మహావతార్ పరశురామ్

కేజీఎఫ్, కాంతారా, సలార్, మహావతార్ నరసింహ.. ఇలా వరుస బ్లాక్‌బాస్టర్స్‌తో సినిమా స్థాయిని పెంచిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో యానిమేటెడ్ దృశ్యకావ్యం 'మహావతార్ పరశురామ్' రాబోతోంది. పరశురామ జయంతి సందర్భంగా 'మహావతార్' సినీమాటిక్ యూనివర్స్‌ని ప్రజెంట్ చేస్తూ ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని, గ్లింప్స్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గొడ్డలి చేతబట్టి నరమేధాన్ని సృష్టిస్తున్న పరశు రాముడ్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పరశురాముడి ముఖాన్ని చూపించకుండా, ఆయన చేతిలో రక్తంతో తడిసిన పరశు ను(గొడ్డలి), రక్తంతో తడిచి ముద్దయిన యుద్ధభూమిని, దూరంగా భీతితో చూస్తున్న సైన్యాన్ని పోస్టర్‌లో చూపిస్తూ కథపై మరింత ఆసక్తిని పెంచారు మేకర్స్. మహావిష్ణు అవతారాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కథ మోడ్రన్ విజువల్ వండర్‌గా, గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. సామ్ సిఎస్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434